ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 14-08-2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో భారీ వర్షాల దృష్ట్యా సాధారణ జనజీవనానికి ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లను కోరారు.

2. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 26 వేల 326 నీటి వనరులలో 93 కోట్ల రూపాయల విలువైన చేప పిల్లలను వంద శాతం గ్రాంట్ పై విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చెప్పారు.

3. రాష్ట్రంలో ద్విచక్ర వాహనాలు , స్కూటర్లు, కార్లు, జీపులు, అదనపు వ్యక్తిగత వాహనాలకు ప్రభుత్వం సవరించిన పన్ను శ్లాబులు ఈరోజు నుం చి అమల్లోకి వచ్చాయి.

4. తెలంగాణలోని జగిత్యాల , జయశంకర్ భూపాలపల్లి , కరీంనగర్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో ఈరోజు , రేపు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంద ని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది.

**RAIN RELIEF:**

రానున్న మూడు రోజుల్లో భారీ వర్ష సూచనల నేపథ్యంలో రాష్ట్రంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలపై ఈరోజు ఉన్నత స్థాయి సమీక్ష చేసిన మంత్రి - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయల చొప్పున విడుదల చేసినట్లు తెలిపారు. జన జీవనానికి ఆటంకం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. సెలవులో ఉన్న అధికారులు , సిబ్బందిని వెంటనే విధులకు పిలిపించాలని , వర్షాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సూచించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మున్సిపల్ , మెట్రో వాటర్ బోర్డు , ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

**PN**

**KISHAN:**

గత రెండు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర మంత్రి... బిజెపి కార్యకర్తలు కూడా బాధిత వర్గాలకు మద్దతిస్తున్నారని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల నుండి ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని, ఆహారం, ఇతర నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని, సహాయ చర్యలను పర్యవేక్షించేందుకు ఉన్నతాధికారులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

**PN**

**ఫిషరీస్**

రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 26 వేల 326 నీటి వనరులలో 93 కోట్ల రూపాయల విలువైన చేప పిల్లలను వంద శాతం గ్రాంట్ పై విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చెప్పారు. ఈరోజు రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... 28 కోట్ల రూపాయల విలువైన రొయ్య పిల్లలను 300 నీటి వనరులలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. దేశంలో చేప పిల్లల పంపిణీలో తెలంగాణ అగ్రగామిగా ఉందని మంత్రి శ్రీహరి పేర్కొన్నారు. చేపలు, రొయ్య పిల్లల కొనుగోళ్లు ఈ నెల 18 నుంచి 30వ తేది వరకు కొనసాగుతుందన్నారు.

పిఎన్

**TAXES:**

రాష్ట్రంలో ద్విచక్ర వాహనాలు , కార్లు, జీపులు, అదనపు వ్యక్తిగత వాహనాల కు ప్రభుత్వం సవరించిన పన్ను శ్లాబులు ఈరోజు నుండి అమల్లోకి వచ్చాయి. వాహనాల ధర , వాటి వయస్సు ఆధారంగా పన్ను రేట్లు ఉంటాయి. కొత్త మోటార్ సైకిళ్ళ ధరను బట్టి 9% నుండి 18% వరకు జీవితకాల పన్నును విధిస్తారు. అయితే కార్లు, జీపులు వంటి కొత్త రవాణాయేతర నాలుగు చక్రాల వాహనాలపై 13 నుండి 21 శాతం మధ్య పన్ను విధించబడుతుంది. తెలంగాణ మోటారు వాహనాల పన్ను చట్టం , 1963 ప్రకారం - రవాణా, రవాణాయేతర వాహనాలపై జీవితకాల పన్నును పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఉత్తర్వులు జారీ చేసింది.

**DESK**

**BHATTI:**

ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఆంధ్రప్రదేశ్ హెవీ మిషనరీ ఇంజనీరింగ్ లిమిటెడ్ (APHMEL) ఎదగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు . ఆంధ్రప్రదేశ్ విజయవాడ పట్టణానికి సమీపంలో ఉన్న ఇబ్రహీంపట్నంలోని సింగరేణి అనుబంధ సంస్థ APHMEL ను సింగరేణి సిఎండి బలరాంతో కలిసి ఈరోజు సందర్శించారు. కార్మికులతో సంభాషించి అక్కడి సౌకర్యాలను

సమీక్షించారు. కొత్త పరిశ్రమలకు విడి భాగాలు తయారు చేయడానికి, పాత భాగాలను మరమ్మత్తు చేయడానికి APHMEL వద్ద అత్యాధునిక యంత్రాలు, నైపుణ్యం, మానవ వనరులు ఉన్నాయని అన్నారు.

**PN**

**HM-PARTITION:**

దేశ విభజన సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు నివాళులర్పించారు. దేశ విభజన ఫలితంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న వారిని గుర్తుచేసుకోనే రోజు ఇదని అమిత్ షా సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు. దేశ విభజన - హింస , దోపిడీ, దురాగతాలకు దారి తీసిందని, లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారని అన్నారు. ఈ రోజున, కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ముక్కలుగా విభజించిందని, భరతమాత గౌరవాన్ని దెబ్బతీసిందని అమిత్ షా విమర్శించారు.

**NSD**

**I-DAY-PRESIDENT**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ ప్రసంగం సాయంత్రం 7 గంటలకు ఆకాశవాణి జాతీయ నెట్వర్క్ దూరదర్శన్ అన్ని ఛానెళ్లలో లో ప్రసారమవుతుంది. మొదట హిందీలో అనంతరం ఇంగ్లీష్ ల్లో, ఆ తర్వాత ప్రాంతీయ భాషలలో ప్రసారం చేస్తాయి. ఆకాశవాణి కేంద్రం ప్రాంతీయ భాషలలో రాష్ట్రపతి ప్రసంగాన్ని రాత్రి 9 గంటల 30 నిమిషాలకు ప్రసారం చేస్తుంది.

**బ్రేక్**

**DGP & DR.BRAOU COURSE**

రాష్ట్ర పోలీస్ శాఖ , డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సంయుక్తంగా పోలీస్ సిబ్బందికి గ్రాడ్యుయేషన్ కోర్సును ప్రారంభించడానికి ఈరోజు అవగాహన ఒప్పందం పై సంతకాలు చేశారు. ఈరోజు డీజీపీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈమేరకు ఎంవోయూ చేసుకున్న సందర్భంగా డీజీపీ డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ ... రాష్ట్రంలోనే తొలిసారి రెండు విభాగాలు కలిసి పదో తరగతి , ఇంటర్మీడియట్ విద్యార్హతలతో వుండి పోయిన పోలీస్ సిబ్బందికి డిగ్రీలు అందజేసే లక్ష్యంతో పరస్పరం అంగీకారం కుదుర్చుకున్నామని చెప్పారు. దూరవిద్య ద్వారా అందించే ఈ డిగ్రీ కోర్సుల ద్వారా సుమారు 30 వేల మంది పోలీస్ సిబ్బందిని గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ శిక్షణా కేంద్రాల ద్వారా , విద్యాలయం స్టడీ సెంటర్ల ద్వారా డిగ్రీ కోర్సులు , అలాగే వివిధ సాంకేతిక శిక్షణా కోర్సులను అమలు చేయనున్నామని వివరించారు. పలువురు ముగ్గురు నిపుణులతో కోర్సును రూపొందించినట్లు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ , ఏడీజీ వివి శ్రీనివాస్ , విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ విజయ క్రుష్ణారెడ్డి, తదితర అధికారులు, ఆచార్యులు పాల్గొన్నారు.

MSM

**HAR GHAR TIRANGA - MBNR**

కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మేరా యువ భారత్ జిల్లా కేంద్ర యువజన శాఖ అధికారి కోటా నాయక్ తెలిపారు.

**బైట్ ... కేంద్ర యువజన శాఖ అధికారి కోటా నాయక్**

పిటిసి, మహబూబ్ నగర్

**<u>ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం సౌండ్ బైట్</u>**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలు పేద , మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన లబ్ధిదారుడు పీసరి వెంకటేష్ చెప్పారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద తమకు ఉచిత రేషన్ బియ్యం అందుతున్నాయన్నారు. తమ కుటుంబంలోని నలుగురు సభ్యులకు ఒక్కొక్కరికి నెలకు 5 కిలోల బియ్యం చొప్పున ప్రతినెల 20 కిలోల ఉచిత రేషన్ బియ్యం పొందుతున్నామ ని ఆకాశవాణితో చెప్పారు...

బైట్ ... పిసరి వెంకటేష్

**పిటిసి, సిరిసిల్ల**

**WEATHER:**

తెలంగాణలోని జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో ఈరోజు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంద ని వాతావరణ శాఖ హెచ్చరించి, ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. అదే విధంగా ఆదిలాబాద్ , భద్రాద్రి కొత్తగూడెం , హనుమకొండ, హైదరాబాద్, జనగాం, కామారెడ్డి, ఖమ్మం, కొమరం భీమ్ ఆసిఫాబాద్ , మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి , రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, వరంగల్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది, ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

**PN**

**వర్షాలు - వికారాబాద్**

వికారాబాద్ జిల్లా లోని వివిధ ప్రదేశాలలో ఈ తెల్లవారుజామున స్వల్పంగా భూమి కంపించింది. రిక్టర్ స్కేల్ పై దీని తీవ్రత 3.1గా నమోదైంది. తెల్లవారుజామున 3 గంటల 45 నిమిషాల ప్రాంతంలో కుత్బుల్లాపూర్, బసిరెడ్డిపల్లి, రంగాపూర్, న్యామత్ నగర్, పరిగి, ఇతర

ప్రాంతాల్లో భూమి కంపించినట్లు తెలుస్తోంది. ఇలా ఉండగా, భారీ వర్షాల కారణంగా జిల్లాల్లో పత్తి పొలాలు నీట మునిగాయి. కొన్ని చెరువులు, వాగులు పొంగి ప్రవహిస్తుండడంతో జిల్లాకు వివిధ గ్రామాలకు మధ్య రాకపోకలకు అంతరాయం కలిగింది. కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు.

**బైట్ ... కలెక్టర్ ప్రతీక్ జైన్**

పిటిసి, వికారాబాద్

**CLOSING**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 8 గంటలకు జాతీయ వార్తలు వింటారు.

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 14TH AUG, 2025**
**SDP:HR (Released at 16:30) PAGE NO: 01**

**RAINS:** Mild tremors were felt at various places in Vikarabad district in the early hours of today. The earthquake measuring 3.1 magnitude on the Richter scale reportedly hit Qutbullapur, Basireddypally, Rangapur, Nyamatnagar, Parigi and other areas around 3.45 am. The quake recorded by the National Centre for Seismology had its epicentre west of the Qutbullapur village in farmlands at a depth of 10 km. According to the official sources, there are no reports of loss of life or property damage. Residents of many areas reported that the tremors were felt for a few seconds. Meanwhile, heavy rains left many cotton fields under sheets of water, while a few tanks were breached with overflowing streams disrupting traffic movement in different villages in Vikarabad district.the district Collector Pratik Jain along with district Police superintendent visited affected areas.(**SB**) The intermittent rains affected normal life. PTC/VKB 11

**BHATTI:** Deputy Chief Minister Bhatti Vikramarka Mallu said Andhra Pradesh Heavy Machinery & Engineering Limited (APHMEL) company’s growth would depend on the hard work of its employees and their forward-thinking approach. the Deputy Chief Minister said APHMEL company, a subsidiary of Singareni Collieries Limited, should expand beyond manufacturing and repairing machinery for Singareni Collieries. During his visit to APHMEL’s unit in Ibrahimpatnam,

near Vijayawada, along with Singareni CMD N Balaram today, the Deputy Chief Minister interacted with workers and reviewed the facilities. He said APHMEL possesses unmatched machinery and skilled human resources for manufacturing spare parts for new industries and repairing old components. Bhatti Vikramarka announced that a consultancy will soon be appointed to study the company's operations and local conditions and to recommend measures for its growth. PN12

**KISHAN:** Union Coal and Mines Minister G Kishan Reddy today expressed concern over the hardships faced by people in Telangana due to the heavy rains lashing the State for the past two days. In a statement, the Union Minister said the BJP workers also extending support to affected communities. He urged the State government to evacuate residents from flood-hit areas to safer locations, ensure the supply of food and other essentials, and deploy senior officials to directly oversee relief measures. PN 7



**FISH:** Telangana Fisheries chairman Mettu Saikumar today said State government has approved the implementation of the free fingerlings distribution scheme for 2025–26. The government has sanctioned the purchase and distribution of 90 crore fingerlings at a cost of 122 crore rupees, as per the orders issued yesterday. The scheme, which has been in operation for the past several years, aims to boost fish production and support the livelihoods of fishermen across the State. According to an official statement, the Fisheries department will invite tenders over the next month and finalise them by September 15. PN 8

**RAIN RELIEF:** Revenue Minister Ponguleti Srinivas Reddy today held a video conference with district collectors, along with chief secretary Ramakrishna Rao, and reviewed the rain-related disruptions across State. The Minister said one crore rupees has been released to each district to carry out relief operations. He directed the officials to take all precautionary measures to prevent loss of life and property. All officers and staff currently on leave have been instructed to return to duty immediately. In view of the Meteorological Department's forecast of heavy rains over the next three days, Collectors have been asked to remain on high alert and take steps to ensure there is no disruption in normal life. Special focus has been placed on low-lying and flood-prone areas, where protective measures are to be implemented immediately. In Greater Hyderabad, the Minister directed GHMC, Metro Water board and traffic departments officials to work in close coordination so that the residents do not face difficulties during heavy rains. MIDDAY 13

**JYOTI YATRA:** The annual Rajiv Jyoti Yatra, which commenced from Sriperumbudur and will culminate in Delhi on August 20, the birth anniversary of former Prime Minister Rajiv Gandhi, reached Hyderabad today. TPCC President Mahesh Kumar Goud, the Yatra was accorded a grand welcome at Gandhi Bhavan at Nampally in Hyderabad. DCC President Rohin Reddy, Fisheries Chairman Mettu Sai Kumar, Party's Nampally division Incharge Feroz Khan, General Secretary Allam Bhaskar, and several other Congress leaders and activists participated in the reception, paying rich tributes to Rajiv Gandhi's legacy. PN 8



**WEATHER:** Heavy to Very Heavy Rainfall very likely to occur in Jagityal, Jayashankar Bhupalpally, Karimnagar, Mahabubabad, Mancherial, Mulugu, Nirmal, Nizamabad, and Peddapalli districts of Telangana for today and tomorrow. An Orange alert has been issued to these districts. Similarly Heavy Rainfall very likely to occur at isolated places in Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jangaon, Kamareddy, Khammam, Komaram Bheem Asifabad, Medak, Medchal Malkajgiri, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Vikarabad, and Warangal districts of Telangana. An yellow alert has been issued to these districts. Thunderstorm accompanied with Lightning and Gusty winds very likely occur at isolated places in ALL districts of Telangana. PN 10

**GUEST:** The Government has invited one hundred beneficiaries, along with their spouses, under the National SC-ST Hub (NSSH) Scheme as special guests to witness the Independence Day ceremony at the Red Fort in New Delhi tomorrow. These beneficiaries are from both rural and urban areas, representing various States, including six North Eastern States and six Union Territories. Union Ministers Jitan Ram Manjhi and Shobha Karandlaje will also host a lunch on Independence Day in honour of the special guests. NSD 7

**POLICE MEDALS:** A total of 1090 Personnel of Police, Fire, Home Guard, Civil Defence and Correctional Services have been awarded Gallantry and Service Medals on the occasion of Independence Day 2025. The Ministry of Home Affairs said, 233 personnel have been awarded the Medal for Gallantry, 99 personnel awarded the President's Medal for Distinguished Service and 758 personnel awarded the Medal for Meritorious Service. NSD 6

**HM-PARTITION:** Union Home Minister Amit Shah today paid tribute to those who lost their lives in the horror of the partition. In a social media post, Amit Shah

said that Partition Horrors Remembrance Day is a day to express condolences by remembering the pain of those who suffered due to the partition of the country and its tragedy. He added that the partition led to violence, exploitation, and atrocities, and millions of people endured displacement. The Union Minister further added that on this day, the Congress party divided the nation into pieces, hurting the pride of Mother India. **NSD 8**



**TAXES:** The Revised tax slabs for motorcycles, scooters, cars, jeeps, and company-owned or additional personal vehicles has come into effect from today. Under the new structure, tax rates have been increased across various categories based on the cost of vehicles and their age. New motorcycles will attract life tax ranging from 9% to 18% depending on cost, while new non-transport four-wheelers such as cars and jeeps will be taxed between 13% and 21%. Company-owned and second personal vehicles will face higher rates, starting from 15% and going up to 25%. The State government has issued orders enhancing life tax on both transport and non-transport vehicles under the Telangana Motor Vehicles Taxation Act, 1963 yesterday. DESK 10

**HEADLINES**

1. Revenue Minister Ponguleti Srinivas Reddy asks Collectors to remain on high alert and take steps to ensure there is no disruption in normal life in view of rains.
2. Deputy Chief Minister Bhatti Vikramarka says APHMEL company’s growth to depend on the hard work of its employees and their forward-thinking approach.
3. The Revised tax slabs for motorcycles, scooters, cars, jeeps, and company-owned or additional personal vehicles comes into effect from today.
4. Heavy to Very Heavy Rainfall very likely to occur in Jagityal, Jayashankar Bhupalpally, Karimnagar, Mahabubabad, Mancherial, Mulugu, Nirmal, Nizamabad, and Peddapalli districts of Telangana for today and tomorrow.

**ORDER**

RAIN RELIEF – KISHAN - RAINS – BHATTI – HM PARTITION - -

**BREAK**

FISH - TAXES – GUEST – POLICE MEDALS – WEATHER – JYOTHI YATRA – OTHER ITEMS IF ANY…